## మాస్టర్ మైండ్స్‌తో

# వీఐటీ బిజినెస్ ఒప్పందం

**అమరావతి, ఆంధ్రప్రభ**: ప్రతిష్టాత్మక విద్యా సంస్థ వీఐటీ అమరావతి మరో విశిష్టమైన ఒప్పందాన్ని చేసుకుంది. శుక్రవారం మరో ప్రతిష్టాత్మక విద్యా సంస్థ వీఐటీ ఏపీ బిజినెస్ స్కూల్ ఎంవోయూలు చేసుకుంది. ఈ సందర్భంగా వీఐటీ వైస్ ఛాన్సలర్ ఎస్వీ కోటారెడ్డి మాట్లాడుతూ ఈ ఒప్పందం విద్యార్థులకు సీఏ ఇంటిగ్రేటెడ్ కరిక్యులమ్‌కు ఎంతగానో తోడ్పడుతుందని

క్రెడిట్ ఆర్గనైజేషన్స్, ఎకనమిక్ కన్సల్టెన్సీలు, ఇన్సూరెన్స్ ఇండస్ట్రీ సివిల్ సర్వీసెస్, పెట్టుబడులు తదితర రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కోర్సు మిగతా విభాగాలకు భిన్నంగా ఉంటుం దని మొత్తం ఆరు సెమిష్టర్లలో పూర్తవుతుందని తెలిపారు. అనంతరం మాస్టర్ మైండ్స్ డైరెక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ఈ ఒప్పందం వల్ల విద్యార్థులకు మరింత మేలు కలుగుతుందని ఒకే సమయంలో బీకాంతో పాటు సీఏని అభ్యసించి విలువైన సమయాన్ని ఆదా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు